క్లుప్తంగా

మట్టికుప్పలు తొలగింపు



మట్టికుప్పలు తీసిన ప్లాట్‌ఫాం

సాక్షి ఎఫెక్ట్..

ఖానాపూర్: పట్టణంలోని వ్యవసాయ మా ర్కె ట్ యార్డు ఆవరణలో ధాన్యం ఆరబెట్టే ప్లాట్‌ఫాంపై మట్టి కుప్పలు ఉండడంతో ఈనెల 26న వడ్లు ఆరబెట్టే దెలా అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన మార్కెట్ కమిటీ కార్యదర్శి మైలారపు భూమన్న ఆధ్వర్య ంలో యార్డులో ప్లాట్‌ఫాంతో పాటు పలు చోట్ల ఉన్న మట్టి కుప్పలను తొలగించి వేయించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

భైంసారూరల్: మండలంలోని కామోల్‌లో శు క్రవారం విద్యుదాఘాతంతో ఆవు మృతి చెంది ంది. భోజన్నకు చెందిన ఆవు శివారులోని చేను లో మేస్తుండగా తెగిపడిన విద్యుత్ తీగ తగిలి మృతి చెందింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలోని గాజులపేట్, బంగల్‌పేట్‌లో 11కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మ తులు చేపడుతున్నందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. గాజులపేట్, బంగల్‌పేట్ డాక్టర్స్‌లైన్, మోచీగ ల్లి, బుధవార్‌పేట్, నాయుడువాడ కాలనీల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు



సమ్మెలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

భైంసారూరల్: తమ సమస్యలు పరిష్కరించా లంటూ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. శుక్రవారం భైంసా ఎంపీడీవో కార్యాలయం వద్ద వారు సమ్మె చేపట్టగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మద్దతు తె లి పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సోలంకి భీంరావు, జాగృతి ముథోల్ కన్వీనర్ భోస్లే పండిత్ పటేల్ తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

ఖానాపూర్: గుండెపోటు సమయంలో ప్రాణా లు కాపాడే సీపీఆర్‌పై అవగాహన ఉంచుకో వాలని డాక్టర్ కామేశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగ న్వాడీ టీచర్లకు సీపీఆర్‌పై అవగాహన కల్పిం చారు. హెల్త్ ఎడ్యుకేటర్ జయలలిత, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య, సీడీపీఓ సరిత, సూప ర్‌వైజర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.

బుద్ధుడి బోధనలు ఆచరణీయం

భైంసాటౌన్: బుద్ధుడి బోధనలు ఆచరణీయ మని భైంసా ఆర్డీవో రవికుమార్ అన్నారు. గౌతమబుద్ధుడి జయంతి పురస్కరించుకుని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వ హించగా శుక్రవారం ఆర్డీవో చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.

రైతులకు పరిహారం ఇవ్వాలి

నిర్మల్‌రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న పంటలను సర్వే చేసి బాధిత రైతు లకు పరి హారం చెల్లించాలని బీజేపీ నాయకు లు డిమాండ్ చేశారు. మండలంలోని తల్వేద గ్రామంలో దెబ్బ తిన్న పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మె డిసెమ్మె రాజు శుక్ర వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆరుగాలం శ్రమం వర్షా ర్పణం అయిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ అలివేలు, మండల అధ్యక్షుడు తోకల అనిల్, మండల ప్రధాన కా ర్యదర్శి ముచ్చెర్ల నరేశ్, లవకుమార్‌గౌడ్, జమాల్, మేకల సుమన్, గోపి, సురిగెల సాయి, శ్రీనివాస్, వికాస్, చామంత్, లాలురామ్, మురళిగౌడ్, భీమేశ్ తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: జిల్లాలో అకాల వర్షాలతో నష్టపో యిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కె.సర్దార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణం లోని విశ్రాంతిభవనంలో విలేకరులతో మాట్లా డారు. నర్సయ్య, లక్ష్మన్, స్వామి, ప్రసాద్, గం గన్న తదితరులు ఉన్నారు.

30న క్రికెట్ టోర్నమెంట్

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్‌లో ఈనెల 30న క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాకేష్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. మల్లాపూర్‌కు చెందిన ఉడుత పోసులు–ఎల్లవ్వ దంపతుల స్మారకార్థం ఆదివారం నుంచి నిర్వహించే క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు రూ.1500 చెల్లిం చాలన్నారు. విజేతకు రూ.20వేలు, రన్నరప్‌కు రూ10వేలు అందిస్తామన్నారు. ఆసక్తి కల్గిన వారు 81868 52412, 77025 10647, 81063 53092 నంబర్లలో సంప్రదించాలని అన్నారు.

దిగుబడిపై రైతుల దిగాలు

- యాసంగిలోనూ వీడని కష్టాలు
- పైరును దెబ్బతీస్తున్న తెగుళ్లు
- అకాల వర్షాలతో అయోమయం
- భయాందోళనలో సదర్మాట్ ఆనకట్ట అన్నదాతలు

ఖానాపూర్: ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతన్నకు కష్టాలు తప్పడం లేదు. ఖానాపూర్ మండ లంలోని పాతఎల్లాపూర్ వద్ద సదర్మాట్ కాలువ దెబ్బతినడంతో తాత్కాలిక మరమ్మతుల కారణంగా ఈసారి యాసంగి పంటలను ఆలస్యంగా సాగు చేశారు. ఖరీఫ్‌లో అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోయారు. ఈసారైనా కాలం కలిసి వస్తుందను కుంటే ఆదిలోనే వరి పంటను కాండం తొలుచు పురుగు ఆశించడంతో పైరు దెబ్బతింది. ఇటీవల కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలుల తో వరి, మొక్కజొన్న, నువ్వు తదితర పంటలను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి.

వేల ఎకరాల్లో ప్రభావం..

ఖానాపూర్, కడెం మండలాల పరిధిలోని సదర్మాట్ ఆనకట్ట పరిధిలో 14,600 ఎకరాల్లో వరి, 1,400 ఎక రాల్లో మొక్కజొన్న సాగు చేసినట్లు అధికారుల లెక్క లు చెబుతున్నాయి. ప్రస్తుతం వరిపైరు గింజ దశ లో.. కొన్నిచోట్ల పట్టు దశలో ఉండగా, మరికొన్ని చోట్ల పొట్టదశలో ఉంది. ఈ తెగులు ఆశిస్తే వరికంకి గొలుసు కింద నల్లటి మచ్చలు ఏర్పడతాయి. తర్వాత కంకి ఎండిపోయి, రెండు, మూడు రోజుల్లోనే గింజలు తాలుగా మారుతాయి.



ఖానాపూర్‌లో తెగులు సోకిన వరి పొలం

సగం దిగుబడి రావడమే గగనం..

ఆయకట్టు పరిధిలో అగ్గితెగులు, మెడవిరుపు తెగు లు ప్రభావం ఎక్కువగా ఉంది. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.25 వేలకుపైగా పెట్టుబడి పెట్టారు. వరి నాటు వేసిన వారం రోజుల్లోనే పలుచోట్ల కాం డం తొలుచు పురుగు వ్యాప్తి చెందింది. రైతులు రూ.10వేల వరకు ఖర్చు పెట్టి ఆరు సార్లు రసాయన మందులు పిచికారీ చేసినా ఫలితం దక్కలేదు. ఇంకో 20 రోజులైతే పంట చేతికి వస్తుందనగా, మెడ విరుపు తెగులు రైతన్నను ఆందోళనకు గురిచేస్తోంది. ఎకరాకు 40 బస్తాల దిగుబడి వస్తుందని ఆశిస్తే అం దులో సగం రావడమే గగనంగా మారిందని అన్న దాతలు అందోళన చెందుతున్నారు.

వాతావరణ మార్పులే కారణం..

వాతావరణ మార్పులే ఈ తెగులుకు కారణమని వ్యవసాయాధికారులు అధికారులు అంటున్నారు. దీని లక్షణాలు కనిపిస్తే పొలం నిండా నీరు పెట్టాలని.. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరబెట్టొద్దని వారు సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటిస్తే మేలు..

రైతులు ఇష్టానుసారం రసాయన ఎరువులను వాడ కుండా వ్యవసాయాధికారుల సలహాలు తీసు కోవాలి. సాధ్యమైనంత వరకు సేంద్రియ ఎరువు లనే వినియోగించాలి. దీంతో పెట్టుబడి తగ్గుతుంది. రైతులు వాడే ఎరువుల్లో 30 నుంచి 35 శాతం మాత్రమే మొక్కలు తీసుకుంటాయని మిగతావి వృ థాగా మారుతాయని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

పెట్టుబడి వచ్చేలా లేదు



తెగులు వచ్చిన వెంటనే అధికా రుల సూచన మేరకు మందులు చల్లినం. అయినా ఫలితం లేక పోయింది. మొదట్లో పైరు బా గానే వచ్చింది. అంతలోనే మెడ విరుపు తెగులు పైరును నాశనం చేసింది. రెక్కల కష్టం చేస్తే పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు. చేతికొచ్చిన పంట కళ్లముందే ఇలా ఉంటే ఏం చేయాలో తోచడం లేదు.

– మేకల లచ్చన్న, రైతు, తర్లపాడ్

రైతుల్ని అప్రమత్తం చేశాం



ఇప్పటికే మెడవిరుపు తెగులుపై రైతులను అప్రమత్తం చేశాం. తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్య లపై అవగాహన కల్పించాం. కాండం తొలుచు పురుగు, కాం డం కుళ్లు తెగులు ఉధృతి కనిపి స్తోంది. రైతులు దిగులు పడకుండా అప్రమత్తంగా ఉండాలి.

– ఆసం రవి, మండల వ్యవసాయాధికారి, ఖానాపూర్

పరిహారం ఇవ్వాలి



అకాల వర్షాలు, తెగుళ్లతో పంట నష్టపోయిన రైతులకు ప్రభు త్వం ఎకరాకు రూ.40 పరిహారం చెల్లించాలి. రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. కొన్నేళ్లుగా ప్రభుత్వాలు పంట నష్టపోయినప్పు డల్లా సర్వేలు చేయడం తప్ప బాధితులకు ఎటువం టి పరిహారం ఇవ్వడం లేదు.

– ఎల్.రాము, వైఎస్సార్‌టీపీ, నియోజకవర్గ కోఆర్డినేటర్

సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

కుంటాల: మండలంలోని కల్లూర్‌లో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నందుకు సీఎం కేసీఆర్, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్‌ఎస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. డీసీసీబీ డైరెక్టర్ తుర్పాటి వెంకటేష్, బండి రమణగౌడ్, సునీల్‌రెడ్డి, పురుషోత్తం, రజనీకాంత్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

గొల్లమాడలో..

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ గ్రామం లో శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, భాస్కర్, బీఆర్‌ఎస్ గ్రామాధ్య క్షుడు కుమ్మరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



ముథోల్‌లో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రైతులు

ఎమ్మెల్యేకు సన్మానం

ముథోల్: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పా టుకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్య లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి కేంద్రాల ఏర్పా టుకు కృషి చేసిన ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని శుక్రవారం మండల కేంద్రంలో రైతులు, ప్రజాప్ర తినిధులు ఘనంగా సన్మానించారు. పోతన్నయా దవ్, బాబన్న, బాబురావు, కుభీర్ సర్పంచ్ విజయ్, రాజేశ్వర్ తదితరులున్నారు.

బీజేపీలో చేరిన నాయకులు

సారంగపూర్: మండలంలోని ఆలూరు గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు పతాని నర్సయ్యతో పాటు దాదాపు 20మంది యువకులు బీజేపీలో చేరగా మహేశ్వర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముత్యం రెడ్డి, భూపతిరెడ్డి, సాహెబ్‌రావు, రాంశంకర్‌రెడ్డి, మధు, మురళీధర్, తదితరులు ఉన్నారు.

లోకేశ్‌రెడ్డి అంత్యక్రియలకు హాజరు

సారంగపూర్ మండలంలోని ప్యారమూర్ గ్రామా నికి చెందిన లోకేష్‌రెడ్డి గురువారం విద్యుదాఘాతం తో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం ఆయన అం త్యక్రియలకు హాజరయ్యారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో బీజేపీ నాయకులు రాంశంకర్‌రెడ్డి, సాహెబ్ రావు, విలాస్, ముత్యంరెడ్డి, మహేందర్, తదితరు లు ఉన్నారు.



బీజేపీలోకి ఆహ్వానిస్తున్న మహేశ్వర్‌రెడ్డి

సోన్: జిల్లా కేంద్రంలోని మహేశ్వర్‌రెడ్డి నివాసంలో మండలంలోని కడ్తాల్, శాకెర గ్రామాల బీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరగా వారికి ఆయన కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షిప్త వార్తలు

సురక్షిత పని కల్పించాలి

నిర్మల్‌రూరల్: కార్మికులు, ఉద్యోగులకు సురక్షిత మైన, ఆరోగ్యకరమైన పని కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సారంగపూర్ జెడ్పీటీ సీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో అం తర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం సందర్భం గా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ అధ్యక్షులు స్వదే శ్ పరికిపండ్ల మాట్లాడుతూ వృత్తిపరమైన ఆరోగ్యం , భద్రత (ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ)ను ప్రభు త్వం ప్రాథమిక హక్కుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన బాధిత కుటుం బాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

యూనిఫాం పంపిణీ

కడెం: మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో ప్రియదర్శిని మండల సమాఖ్య ఈసీ సభ్యులకు శుక్రవారం యూనిఫాం చీరలను ఏపీఎం రాజారాం , సిబ్బంది పంపిణీ చేశారు. సీసీలు స్వామి, విఠల్, జ్యోతి, అకౌంటెంట్ లింగన్న, తదితరులు ఉన్నారు.

బీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా ప్రకాశ్

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లి గ్రామానికి చెందిన టేకు ప్రకాశ్‌ను బేడ(బుడగ)జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియ మితులయ్యారని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంతప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ఉస్మానియా క్యాంపస్‌లో సమావేశం లో ప్రకాశ్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

విద్యుత్ డీఈకి రైతులు వినతి

ముథోల్: రైతులకు విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందని.. సమస్య పరిష్కరించాలని ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, రైతులు అన్నారు. శుక్రవారం భైంసాలో విద్యుత్ డీఈ శ్రీనివాస్‌రెడ్డికి రైతులతో కలిసి వినతి పత్రం అందించారు.

అదనపు బాధ్యతలు అప్పగింత

కుంటాల: తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం నుంచి పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా సూపరింటెండెం ట్ అన్నపూర్ణ, జూనియర్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు రాజాబాపు, ఉత్తమ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. రాజాబాపుకు మోదన్‌పూర్, సూర్యపూర్, అంబుగామ, ఉత్తమ్‌కు అంబకంటితండా, లింబా (కే), లింబా (బి), సూపరింటెండెంట్ అన్నపూర్ణకు పెంచికల్‌పాడ్, విఠపూర్, వెంకూర్, నవీన్‌కుమార్‌కు ఓలా, దౌనెల్లి, కల్లూర్, అందకూర్ గ్రామాల అద నపు విధులు అప్పజెప్పినట్లు పేర్కొన్నారు.

అనుమానితుల సమాచారం ఇవ్వండి

లోకేశ్వరం: గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కన బడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సాయికుమార్ అన్నారు. శుక్రవారం మండ లంలోని రాజూరలో సైబర్ నేరాలపై ప్రజలకు అవ గాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో రాత్రి యువకులు గస్తీ నిర్వహించాలన్నారు. పెండిం గ్ చలాన్లు చెల్లించాలన్నారు. సర్పంచ్ ముత్తగౌడ్, పోతన్న, శ్రీనివాస్, భూమన్న, భోజన్న ఉన్నారు.

సరుకులు అందించాలి

మామడ: పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా అందించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి కట్ల లక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

1 నుంచి వేసవి క్రీడాశిబిరాలు

కుభీర్: మండలంలో ఎంపిక చేసిన పాఠశాలల్లో వచ్చే నెల ఒకటి నుంచి 31 వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఉంటాయని ఎంఈవో చంద్ర కాంత్ తెలిపారు. కుభీర్, పల్సి, నిగ్వా, పార్డి(బి), గొడ్సర, రంజని పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు శిక్షణలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆయా పాఠశాలల్లో ఉదయం 7:30 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించే శిక్షణలో ఆటపా టలు, కథలు, మానవత్వ విలువలు, విద్యా నైపు ణ్యాలు నేర్పిస్తారని తెలిపారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్: మండలంలోని బీర్నంది, పాత ఎల్లాపూర్, సత్తనపల్లి, మస్కాపూర్, బాదనకు ర్తి, రాజుర గ్రామపంచాయతీల పరిధిలో నిర్వ హించే క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని మండల క్రీడల ఇన్‌చార్జి ఎ.రవీందర్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావే శంలో మాట్లాడారు. మే 1 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఆటలపోటీల్లో 10 నుంచి 15 ఏళ్లున్న బాలబాలికలకు ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారం, చదరంగం, మార్షల్ ఆర్ట్స్, టెన్నికాయిట్ తదితర ఆటలను నేర్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు 99511 98890, 96763 25224, 99631 68632 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

మామడ మండలంలో..

మామడ: మండలంలోని మామడ, పొన్కల్, కొరిటికల్, కమల్‌కోట్, దిమ్మదుర్తి, బురదపల్లి గ్రామాల్లో నిర్వహించే వేసవి క్రీడాశిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని ఇన్‌చార్జి పీడీ సత్యనారాయణ తెలిపారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఆరో తరగతి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వాస్పత్రిలో ఉపాధ్యాయురాలి ప్రసవం

కుంటాల: కుంటాలకు చెందిన గోస్కుల శైలజ–వంశీ దంపతులు ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వంశీ భైంసా మండలం ఈలేగాం పంచాయతీ కార్యదర్శిగా, శైలజ ఆసిఫాబాద్ జిల్లా చింతమానే పల్లి మండలగుడెంలో ఉపా ధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. గర్భవతి అయిన శైలజ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోనే నెలనెలా వైద్య పరీక్షలు చేయించుకుంది. నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం కవలలు(పాప, బాబు)కు జన్మనిచ్చింది.

సదస్సు సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: విపస్యన అంతర్జాతీయ ధ్యానకేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహించే అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులు చిలువేరు సాయిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అటెన్షన్ ప్లీజ్.. నీటి వృథాను అరికట్టాలి



తానూరు: మండలంలోని ఖర్బాలా గ్రామంలో హనుమాన్ ఆలయ సమీపంలో సింగిల్‌ఫేజ్ మో టార్ నీరు వృథాగా పోతోంది. మరోవైపు గ్రామంలో భగీరథ పైప్‌లైన్ చెడిపోవడంతో ఇంటింటికీ తాగునీరు సరఫరా చేయడం లేదు. దీంతో కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అధికారు లు మోటార్ నీటిని కాలనీలో సరఫరా చేసి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: పృథ్వీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఫోన్: 99856 65568

జెడ్పీలో భవిష్యనిధి విభాగం ఏర్పాటు చేయాలి

నిర్మల్‌రూరల్: జిల్లాల విభజన జరిగి ఆరేళ్లు గడి చినా జిల్లా పరిషత్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీపీఎఫ్ ఖాతాలు, లావాదేవీలు ఇప్పటికీ ఆదిలాబాద్ జిల్లా పరిషత్‌లోనే జరుగుతున్నాయని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయ కులు తెలిపారు. దీంతో లావాదేవీల కోసం ఉద్యోగు లు, ఉపాధ్యాయులు ఆదిలాబాద్‌కు వెళ్లాల్సి వస్తోం దని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా పరిషత్ కార్యాల యంలో జీపీఎఫ్ విభాగం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు జెడ్పీ సీఈవో సుధీర్ బాబుకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ జిల్లా నాయకులు దాసరి శంకర్, షేక్ షబ్బీర్‌అలీ, విజయ్‌కుమార్, రాజేశ్ నాయక్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాగా ఏర్పడిననా జిల్లాలోని ఉపాధ్యాయులు జీపీఎఫ్ కోసం ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పాత జిల్లా ఆదిలాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి నిర్మల్ జిల్లాకు సంబంధించిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల అకౌం ట్స్ లెడ్జర్లను వెంటనే తెప్పించుకుని పార్ట్ ఫైనల్ లోన్లతోపాటు అన్నిరకాల లోన్లు, ఫైనల్ పేమెం ట్స్‌కు సంబంధించిన అన్ని అప్లికేషన్లు పరిష్కరిం చాలని కోరారు. త్వరగా జెడ్పీలో జీపీఎఫ్ విభాగం ఏర్పాటు చేస్తామని జెడ్పీ సీఈవో హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినవారిలో అబ్దుల్ సాజిద్, గోవర్ధన్, అశోక్‌కుమార్ ఉన్నారు.



సీఈఓకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

తానూరు: ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాల ను కొనసాగించాలని సర్పంచ్ బాలాజీ అ న్నారు. శుక్ర వారం మండలంలోని బెంబర, దౌ లతాబాద్ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ని ర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దౌలతాబాద్‌లో ఎస్సై విక్రమ్ పంచరంగి జెండా ఆవిష్కరించారు. వన్నేకర్ రాహుల్, సంబాజీ, లక్ష్మికాంత్ వన్నేకర్, గంగాధర్, ఆనంద్‌రావ్, ఉపసర్పంచ్ శ్రీనివా స్, అంబేద్కర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని సాథ్‌గాం గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ గొరోల్ల లక్ష్మి, అంబేద్కర్ సంఘం నాయకు లు దిగంబర్, భోజన్న, సాయినాథ్ ఉన్నారు.

ముథోల్: మండలంలోని బోరిగాంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా బుద్ధుడు, అంబేద్కర్ చిత్రప టాలకు పూలమాలలు వేశారు. అనంతరం పంచ శీల జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ ఎర్రం మురళి, ఎంపీటీసీ కాంబ్లే విఠల్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

లక్ష్మణచాంద: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించి మద్దతు ధర పొం దాలని డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం మండలంలోని రాచాపూర్, చామన్‌పెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రాల వద్ద రైతులను ఇబ్బంది పెట్టవద్దని నిర్వాహకులకు సూచించారు. తేమశాతం రాగానే సంచులిచ్చి తూకం వేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కృష్ణా రెడ్డి, ఎంపీటీసీలు, రమ, అనిత, సర్పంచ్‌లు గం గాధర్, బొర్రవ్వ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



చామన్‌పెల్లిలో కేంద్రం వద్ద రఘునందన్, నేతలు

23 ఏళ్లకు కలిసిన విద్యార్థులు



లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999–2000లో పదో తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం వడ్యాల్ సాయికృష్ణ ఫంక్షన్‌హాలులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 23 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని సందడిగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు లను సన్మానించారు. అంతకుముందు మృతి చెం దిన గురువులు, తోటి స్నేహితులకు నివాళులర్పిం చారు. ఉపాధ్యాయులు కిషన్‌రావు, నసీరుద్దీన్, మోహన్‌రావు, మంజుల, మహేశ్, చంద్ర, గంగన్న, మోహినొద్దీన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె



ఖానాపూర్‌లో ఆకులు తింటూ వీవోఏల నిరసన



కుభీర్‌లో భిక్షాటన చేస్తున్న వీవోఏలు

ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని వీవోఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. కుభీర్, తానూరు, లోకేశ్వరం, కడెంలో భిక్షాటన చేస్తూ నిర సన తెలిపారు. వీవోఏలు మామడలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. లక్ష్మణచాందలో వీవోఏల సమ్మెకు కాంగ్రెస్ నాయకు లు, సారంగపూర్ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి మద్దతు తెలిపారు. సోన్, నర్సాపూర్(జి), ఖానాపూర్ మం డల కేంద్రాల్లో వీవోఏలు వినూత్న రీతిలో ఆకులు తింటూ నిరసన తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్